1. మంగళవారము వివాహమునకు నిషిద్ధమని కొందరు చెప్పినారు. కానీ కొందరు మంగళవారము మధ్యమమని చెప్పినారు. ''సోమబుధగురుశుక్రవారాః శుభాః, అన్యే మధ్యమాః'' అని ధర్మసింధువచనము. 2.) సూర్యసిద్ధాంతరీత్యా క్షయతిథి ఉన్ననూ దృగ్గణితములో క్షయతిథి లేని ఎడల ఆ ముహూర్తము నిర్దుష్టమైనది. 3.) రాహుకాలము మొదలగునవి అనేకుల ప్రకారము దోషమే కాదు. మరి కొందరి ప్రకారము బలిష్ఠమైన యోగాదులున్నచో రాహుకాలాదిదోషములు పరిహృతమవుతాయి. 4. వివాహముహూర్తాదులకు సూర్యోదయకాలమునకున్న దృగ్గణిత ప్రకారము తిథులను ఇవ్వడం జరిగినది. నక్షత్రము మాత్రము ముహూర్తసవ ఎయములోనిది.

### అనిర్వాహపక్షమందు ముహూర్తములు

1. వెనుకటి రోజు మరియు మరుసటి రోజు వ్యతీపాతము, వైధృతి, కరిదినము, దుష్టనక్షత్రములు ఉన్నచో ఆ దుష్టదినములను పరిత్యజించి వివాహమును చేయవలెను. 2. ముహూర్తమునకు వెనుక ముందు దుష్టకాలములున్నచో ఆ దుష్టకాలము ముక్తాయమైన తరువాత వివాహములోని ప్రధానమైన కర్మకలాపములను ప్రారంభించి దుష్టకాలము వచ్చేలోపు ఆ కార్యములను ముగించవలెను. 3) విశేషమైన విషయములకోసము జ్యోతిర్విద్వాంసులను సంప్రదించవలెను.

4. దశమీ తిథి వివాహమునకు మాత్రమే కేటాయించబడినది. నిషేకమునకు నిషిద్ధమైనది.

5. దశమీ ఉపనయనము– చౌలమును ఉపనయనముకన్నా పూర్వమే చేసినట్లయితేనే (బ్రహ్మోపదేశము) ఉపనయనమును దశమీతిథియందు చేయవచ్చును. ఉపనయనము చౌలము రెంటినీ ఒకే రోజు చేయువారు దశమియందు చేయరాదు.

### ఉపనయనముహూర్తములు

| తేది | మాస పక్ష | తిథి | వార | నక్షత్ర | రాశి | అంశ | సమయ | రాశి |
|---|---|---|---|---|---|---|---|---|
| గురు - శుక్ర అస్తం ఉన్నందువలన వైశాఖమందు ముహూర్తములు లేవు | | | | | | | | |
| 26-04-2024 | చైత్ర కృష్ణపక్ష | 2 | శుక్ర | అను | మిథు | తులా | 09:15 | వృశ్చిక |
| 28-04-2024 | చైత్ర కృష్ణపక్ష | 5 | రవి | మూల | మిథు | తులా | 09:05 | ధను |
| 31-01-2025 | మాఘ శుక్లపక్ష | 2 | శుక్ర | శత | మీన | కన్యా | 09:55 | కుంభ |
| 03-02-2025 | మాఘ శుక్లపక్ష | 6 | సోమ | రేవతీ | మీన | కన్యా | 09:40 | మేష |
| 07-02-2025 | మాఘ శుక్లపక్ష | 10 | శుక్ర | రోహి | మీన | కన్యా | 09:25 | వృషభ |
| 02-03-2025 | ఫాల్గుణ శుక్లపక్ష | 3 | రవి | ఉ.భా | మేష | వృషభ | 10:10 | మీన |
| | | | | | వృషభ | మీన | 11:20 | మీన |
| 06-03-2025 | ఫాల్గుణ శుక్లపక్ష | 7 | గురు | రోహి | మేష | వృషభ | 09:55 | వృషభ |

### వివాహముహూర్తములు

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 30-06-2024 | జ్యేష్ఠ కృష్ణపక్ష | 9 | రవి | రేవతీ | అభిజిత్ | | 12:24 | మేష |
| 17-11-2024 | కార్తిక కృష్ణపక్ష | 2 | రవి | రోహి | అభిజిత్ | | 12:09 | వృషభ |
| 18-11-2024 | కార్తిక కృష్ణపక్ష | 3 | సోమ | మృగ | అభిజిత్ | | 12:10 | మిథున |
| 23-11-2024 | కార్తిక కృష్ణపక్ష | 8 | శని | మఘా | అభిజిత్ | | 12:01 | సింహ |
| 25-11-2024 | కార్తిక కృష్ణపక్ష | 10 | సోమ | ఉ.ఫా | అభిజిత్ | | 12:00 | కన్యా |
| 03-12-2024 | మా.శీర్ష శు | 2 | మంగళ | మూల | మకర | మీన | 10:20 | ధను |
| | | | | | మకర | వృషభ | 10:45 | ధను |
| 05-12-2024 | మా.శీర్ష శుక్ల | 4 | గురు | ఉ.షా | అభిజిత్ | | 12:16 | మకర |
| 06-12-2024 | మా.శీర్ష శుక్ల | 5 | శుక్ర | శ్రవణ | అభిజిత్ | | 12:15 | మకర |
| 08-12-2024 | మా.శీర్ష శుక్ల | 7 | రవి | శతభిషా | మకర | మీన | 10:00 | కుంభ |
| 14-12-2024 | మా.శీర్ష శుక్ల | 14 | శని | రోహి | మకర | మీన | 09:35 | వృషభ |
| 15-12-2024 | మా.శీర్ష శుక్ల | 15 | రవి | మృగ | మకర | మీన | 09:30 | వృషభ |
| 20-12-2024 | మా.శీర్ష కృష్ణ | 5 | శుక్ర | మఘా | అభిజిత్ | | 12:22 | సింహ |
| 22-12-2024 | మా.శీర్ష కృష్ణ | 7 | రవి | ఉ.ఫా | అభిజిత్ | | 12:22 | సింహ |
| 23-12-2024 | మా.శీర్ష కృష్ణ | 8 | సోమ | హస్తా | అభిజిత్ | | 12:22 | కన్యా |
| 17-01-2025 | పౌష కృష్ణపక్ష | 4 | శుక్ర | మఘా | అభిజిత్ | | 12:39 | సింహ |
| 19-01-2025 | పౌష కృష్ణపక్ష | 6 | రవి | ఉ.ఫా | అభిజిత్ | | 12:35 | కన్యా |
| 24-01-2025 | పౌష కృష్ణపక్ష | 10 | శుక్ర | అను | అభిజిత్ | | 12:36 | వృశ్చిక |
| 31-01-2025 | మాఘ శుక్లపక్ష | 2 | శుక్ర | శతభిషా | మీన | కన్యా | 09:25 | మకర |
| 03-02-2025 | మాఘ శుక్లపక్ష | 6 | సోమ | రేవతీ | మీన | కన్యా | 09:40 | మీన |
| 04-02-2025 | మాఘ శుక్లపక్ష | 7 | మంగళ | అశ్వినీ | మీన | కన్యా | 09:35 | మేష |
| 07-02-2025 | మాఘ శుక్లపక్ష | 10 | శుక్ర | రోహి | మీన | కన్యా | 09:25 | వృషభ |
| 15-02-2025 | మాఘ కృష్ణపక్ష | 3 | శని | ఉ.ఫా | వృషభ | మీన | 12:20 | కన్యా |
| 16-02-2025 | మాఘ కృష్ణపక్ష | 4 | భాను | హస్తా | వృషభ | మీన | 12:15 | కన్యా |
| 18-02-2025 | మాఘ కృష్ణపక్ష | 6 | మంగళ | స్వాతి | అభిజిత్ | | 12:37 | తులా |
| 02-03-2025 | ఫాల్గుణ శుక్లపక్ష | 3 | రవి | రేవతీ | మేష | వృషభ | 10:10 | మేష |
| | | | | | వృషభ | మీన | 11:20 | మేష |
| 03-03-2005 | ఫాల్గుణ శుక్లపక్ష | 4 | సోమ | అశ్వినీ | అభిజిత్ | | 12:35 | మేష |
| 06-03-2025 | ఫాల్గుణ శుక్లపక్ష | 7 | గురు | రోహి | మేష | వృషభ | 10:20 | వృషభ |
| 07-03-2025 | ఫాల్గుణ శుక్లపక్ష | 8 | శుక్ర | మృగ | మేష | వృషభ | 09:00 | వృషభ |

### గృహప్రవేశముహూర్తములు

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 31-01-2025 | మాఘ శుక్లపక్ష | 2 | శుక్ర | శతభిషా | వృషభ | కుంభ | 13:05 | కుంభ |
| 03-02-2025 | మాఘ శుక్లపక్ష | 6 | సోమ | రేవతీ | వృషభ | మీన | 13:05 | మీన |
| 04-02-2025 | మాఘ శుక్లపక్ష | 7 | మంగళ | అశ్వినీ | వృషభ | మీన | 13:00 | వృషభ |
| 07-02-2025 | మాఘ శుక్లపక్ష | 10 | శుక్ర | రోహి | వృషభ | మీన | 12:50 | వృషభ |
| 15-02-2025 | మాఘ శుక్లపక్ష | 3 | శని | ఉ.ఫా | వృషభ | మీన | 12:20 | కన్యా |
| 02-03-2025 | ఫాల్గుణ శుక్లపక్ష | 3 | రవి | రేవతీ | వృషభ | మీన | 11:20 | మీన |
| 06-03-2025 | ఫాల్గుణ శుక్లపక్ష | 7 | గురు | రోహి | వృషభ | మీన | 11:05 | వృషభ |

### ప్రతిష్ఠాపనముహూర్తములు

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 31-01-2025 | మాఘ శుక్లపక్ష | 2 | శుక్ర | శత | వృషభ | కుంభ | 13:05 | కుంభ |
| 03-02-2025 | మాఘ శుక్లపక్ష | 6 | సోమ | రేవతీ | వృషభ | మీన | 13:05 | మీన |
| 04-02-2025 | మాఘ శుక్లపక్ష | 7 | మంగళ | అశ్వి | వృషభ | మీన | 13:00 | వృషభ |
| 07-02-2025 | మాఘ శుక్లపక్ష | 10 | శుక్ర | రోహి | వృషభ | మీన | 12:50 | వృషభ |
| 15-02-2025 | మాఘ శుక్లపక్ష | 3 | శని | ఉ.ఫా | వృషభ | మీన | 12:20 | కన్యా |
| 02-03-2025 | ఫాల్గుణ శుక్లపక్ష | 3 | రవి | రేవతీ | వృషభ | మీన | 11:20 | మీన |
| 06-03-2025 | ఫాల్గుణ శుక్లపక్ష | 7 | గురు | రోహి | వృషభ | మీన | 11:05 | వృషభ |

| | గోత్రము | ప్రవరము |
|---|---|---|
| 1 | అత్రి | ఆత్రేయ అర్చనానస శ్యావాశ్వ |
| 2 | ఆంగీరస | ఆంగీరస ఆంబరీష యౌవనాశ్వ |
| 3 | ఉపమన్యు | వాసిష్ఠ ఇంద్రప్రమద అభరద్వసు |
| 4 | కపి | ఆంగీరస అమహీయువ ఔరుక్షయ్య |
| 5 | కాశ్యప | కాశ్యప అవత్సార నైధ్రువ కాశ్యప అవత్సార అసిత |
| 6 | కుత్స | ఆంగిరస మాంధాత్ర కౌత్స |
| 7 | కౌండిన్య | వాసిష్ఠ మైత్రావరుణ కౌండిన్య |
| 8 | కౌశిక | వైశ్వామిత్ర దేవరాత ఔదల |
| 9 | గార్గ్య | ఆంగిరసశైన్యగార్గ్య, ఆంగీరస బార్హస్పత్య భారద్వాజ శైన్య గార్గ్య |
| 10 | జామదగ్న్య | భార్గవ చ్యావన అప్నవాన ఔర్వ జామదగ్న్య |
| 11 | హరితస | ఆంగీరస ఆంబరీశ యౌవనాశ్వ |
| 12 | మౌనభార్గవ | భార్గవ వైతహవ్య సావేతస |
| 13 | పారాశర | వాసిష్ఠ శాక్త్య పారాశర్య |
| 14 | విశ్వామిత్ర | విశ్వామిత్ర కౌశిక అఘమర్షణ |
| 15 | బాదరాయణ | ఆంగిరస పౌరుకుత్స్య త్రాసదస్యవ |
| 16 | భారద్వాజ | ఆంగిరస బార్హస్పత్య భారద్వాజ |
| 17 | ముద్గల | ఆంగిరస భార్వ్యాశ్వ మౌద్గల్య |
| 18 | (శి)వత్స | భార్గవ చ్యావన ఆప్నవాన ఔర్వ జామదగ్న్య |
| 19 | వాసిష్ఠ | వాసిష్ఠ మైత్రావరుణ కౌండిన్య |
| 20 | వాసిష్ఠ | వాసిష్ఠ ఇంద్రప్రమద అభరద్వసు |
| 21 | విష్ణువృద్ధ | ఆంగిరస పౌరుకుత్స్య త్రాసదస్య |
| 22 | శాండిల్య | శాండిల అసిత దైవల |
| 23 | శాలాంకాయన | విశ్వామిత్ర శాలంకాయన కౌశిక |
| 24 | శౌనక | భార్గవ శౌనహోత్ర గార్త్సమద |
| 25 | గౌతమ | ఆంగీరస ఆయాశ్వ గౌతమ |
| 26 | ముద్గల | ఆత్రేయ అర్చనానస పౌర్వాతిథ |

### ఈ సంవత్సరములోని ఏకాదశీ తిథులు

| మాస | పక్ష | దినాంక | వార | మాస | పక్ష | దినాంక | వార |
|---|---|---|---|---|---|---|---|
| చైత్ర | శుక్ల | 19-04-2024 | శుక్ర | ఆశ్విన | శుక్ల | 14-10-2024 | చంద్ర |
| చైత్ర | కృష్ణ | 04-05-2024 | శని | ఆశ్విన | కృష్ణ | 28-10-2024 | చంద్ర |
| వైశాఖ | శుక్ల | 19-05-2024 | రవి | కార్తిక | శుక్ల | 12-11-2024 | మంగళ |
| వైశాఖ | కృష్ణ | 03-06-2024 | చంద్ర | కార్తిక | కృష్ణ | 26-11-2024 | మంగళ |
| జ్యేష్ఠ | శుక్ల | 17-06-2024 | చంద్ర | కార్తిక | కృష్ణ | 27-11-2024 | బుధ |
| జ్యేష్ఠ | శుక్ల | 18-06-2024 | మంగళ | మా.శీర్ష | శుక్ల | 11-12-2024 | బుధ |
| జ్యేష్ఠ | కృష్ణ | 02-07-2024 | మంగళ | మా.శీర్ష | కృష్ణ | 26-12-2024 | గురు |
| ఆషాఢ | శుక్ల | 17-07-2024 | బుధ | పుష్య | శుక్ల | 10-01-2025 | శుక్ర |
| ఆషాఢ | కృష్ణ | 31-07-2024 | బుధ | పుష్య | కృష్ణ | 25-01-2025 | శని |
| శ్రావణ | శుక్ల | 16-08-2024 | శుక్ర | మాఘ | శుక్ల | 08-02-2025 | శని |
| శ్రావణ | కృష్ణ | 30-08-2024 | శుక్ర | మాఘ | కృష్ణ | 24-02-2025 | చంద్ర |
| భాద్రపద | శుక్ల | 14-09-2024 | శని | ఫాల్గుణ | శుక్ల | 10-03-2025 | చంద్ర |
| భాద్రపద | శుక్ల | 15-09-2024 | రవి | ఫాల్గుణ | కృష్ణ | 25-03-2025 | మంగళ |
| భాద్రపద | కృష్ణ | 28-09-2024 | శని | | | | |

# దశమీ – ఏకాదశీ దేశభేదనిర్ణయము

ఆయా ప్రదేశాలకు అనుగుణంగా, దశమీ ఇత్యాది తిథిమానానికి అనుగుణంగా కొన్ని దశమీ-ఏకాదశీ-ద్వాదశీతిథులు ఆయా ఊరికి భిన్న-విభిన్నంగా ఉంటాయి. కొన్ని ప్రదేశాలకు ఏకాదశీ తిథికి దశమీవేధం ఉంటుంది. కొన్ని ప్రదేశాలలో దశమీవేధం ఏకాదశీ తిథికి ఉండదు. క్రింది పట్టికలో వేధము వేధాభావము అని ఆయా ప్రదేశములు నిర్దేశించబడినవి. ఆ ప్రదేశములందు ఉన్నవారు దానికి అనుగుణంగా తిథిత్రయనియమములను ఆచరించవలెను.

### తేది- 02-06-2024 వైశాఖ కృష్ణ ఏకాదశీ

| వేధము | వేధాభావము |
|---|---|
| 02-06-2024 దశమీ ఆచరణ | 01-06-2024 దశమీ |
| హరివాసరము 19:45 తరువాత | 02-06-2024 ఉపవాసము |
| 03-06-2024 ఉపవాసము | 03-06-2024 పారణ |
| 04-06-2024 పారణము | హరివాసరము 06:38 వరకు |

వేధాభావము– (ఉపవాసము 02–06–24) –కేరళ, గోవా, గుజరాత్ రాజ్యమందు, అమరేలి, ద్వారకా, సోమనాథ, మాతృగయా, జామనగర్, జునాగడ్, పోరబందర్, రాజకోట్, మోరబి, కర్నాటకప్రదేశములో ఉడుపీ, కార్కళ, కుందాపుర, అంకోల, భట్కళ, హొన్నావర, కారవార, కుమటా, బంటవాళ, మంగళూరు, పాజక, నార్క్య. మహారాష్ట్రములో రత్నాగిరి, సావంతవాడి

వేధము– (ఉపవాసము 03–06–24)– పైన సూచితమైన ప్రదేశములను విడిచి భారతదేశములోని మిగిలిన అన్ని ప్రదేశములందు వేధము సంభవించును.

### తేది 17–06–2024, జ్యేష్ఠ శుద్ధ ఏకాదశీ (అతిరిక్త ఏకాదశీ)

జ్యేష్ఠ శుక్లపక్షమందు కొన్ని ప్రదేశములందు అతిరిక్త ఏకాదశీ వచ్చును. (2 ఉపవాసములు ఉంటాయి.) కొన్ని ప్రదేశములందు 1 ఉపవాసము మాత్రమే ఉంటుంది. ఈ క్రింద ఇచ్చిన వివరములను గమనించి అలా ఆచరించవలెను.

| అతిరిక్త ఉపవాసము ఉన్నప్రదేశములకు | అతిరిక్త ఉపవాసము లేని ప్రదేశములకు |
|---|---|
| 16-06-2024 దశమీ | 17-06-2024 దశమీ ఆచరణ |
| 17-06-2024 ఉపవాసము | హరివాసరము 22:05 తరువాత |
| 18-06-24 అతిరిక్తోపవాసము | 18-06-2024 ఉపవాసము |
| 19-06-2024 పారణ, కలామాత్రసాధనీ | 19-06-2024 పారణము |

అతిరిక్త ఉపవాసము ఉన్న ప్రదేశములు (ఉపవాసము 17/18–06–24) – కర్నాటక, తమిళనాడు, గుజరాత్, కేరళ, గోవా, పాండిచేరి రాజ్యములు, మధ్యప్రదేశమందు ఉజ్జైన్, ఇందోర్, తెలంగాణాలో – నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, రంగారెడ్డి, వికారాబాద్, నారాయణపేట, మహబూబనగర్, నాగరకర్నూల్, వనపర్తి, గద్వాల్, భువనగిరి, మేడచల్, మలకాజగిరి, హైదరాబాద్ జిల్లాలు, ఆంధ్రప్రదేశ్ లో– చిత్తూరు, అన్నమయ్య (మదనపల్లి), తిరుపతి, నెల్లూరు, పుట్టపర్తి, కడప, అనంతపురం, కర్నూలు, నంద్యాల జిల్లాలు ఈ ప్రదేశములందు అతిరిక్త ఉపవాసము అవుతుంది. వీరందరూ రెండు ఉపవాసములను చేయవలెను.

మహారాష్ట్రలో అమరావతి, యవతమాళ, నాగపుర్, భండారా, చంద్రాపుర్, గడచిరోళి, గోండియా, వార్ధా

ఈ జిల్లాలను మినహాయించి మిగిలిన అన్ని జిల్లాలలో అతిరిక్త ఉపవాసము ఉంటుంది.

అతిరిక్త ఉపవాసము లేని ప్రదేశములు (ఉపవాసము 18–06–2024) - పైన సూచించబడిన రాజ్యములను మినహాయించి భారతములోని మిగిలిన రాజ్యములందు కూడా మరియు మధ్యప్రదేశ్, తెలంగాణా, ఆంధ్రప్రదేశములందు పైన సూచించబడిన జిల్లాలను మినహాయించి మిగిలిన జిల్లాలలో మరియు మహారాష్ట్రలోని అమరావతి, యవతమాళ, నాగపుర, భండారా, చంద్రాపుర, గడచిరోళి, గోండియా, వార్ధా ఈ జిల్లాలలో అతిరిక్తఉపవాసము ఉండదు. ఆ ప్రదేశములో ఒకటే ఉపవాసముంటుంది.

### తేది 13–10–2024 ఆశ్వీన శుక్ల దేశభేద ఏకాదశీ

| వేధము | వేధాభావము |
|---|---|
| 13–10–2024 దశమీ ఆచరణ | 12–10–2024 దశమీ |
| హరివాసరము 20:55 తరువాత | 13–10–2024 ఉపవాసము |
| 14–10–2024 ఉపవాసము | 14–10–2024 పారణము |
| 15–10–2024 పారణము | హరివాసరము 07:56 వరకు |

వేధాభావము (ఉపవాసము 13-–10–-24) గుజరాత్ రాజ్యములోని అమరేలి, బాటోడ, ద్వారకా, సోమనాథ్, జామనగర్, జునాగడ, పోరబందర్, మోరబి, రాజకోట్, సురేందరనగర్, పాటణ్ ఈ ప్రదేశములలో మాత్రము వేధము ఉండదు.

వేధము (ఉపవాసము 14–10-24)- భారతములోని మిగిలిన ప్రదేశములలో మరియు గుజరాత్ లో పైన సూచించబడిన ప్రదేశములను మినహాయించి మిగిలిన ప్రదేశములలో వేధము ఉంటుంది.

### కార్తిక కృష్ణ ఏకాదశీ, అతిరిక్త ఏకాదశీ

కార్తిక కృష్ణపక్షమందు కొన్ని ప్రదేశములలో అతిరిక్త ఏకాదశీ ఉంటుంది (2 ఉపవాసములు అవుతాయి) కొన్ని ప్రదేశములలో ఒకటే ఉపవాసము అవుతుంది. ఈ క్రింది వివరములను గమనించి దానికి అనుగుణంగా ఆచరించవలెను.

| అతిరిక్త ఉపవాసం ఉన్న ప్రదేశములకు | అతిరిక్త ఉపవాసము లేని ప్రదేశములకు |
|---|---|
| 25–11–2024 దశమీ | 25–11–2024 దశమీ ఆచరణ |
| 26–11–2024 ఉపవాసము | 26–11–2024 ఉపవాసము |
| 27-11-24 అతిరిక్త ఉపవాసము | 27–11–2024 పారణ |
| 28–11–2024 పారణ కలామాత్రసాధనీ | హరివాసరము 09:50 వరకు |

అతిరిక్త ఉపవాసము లేని ప్రదేశములు (ఉపవాసము 26–11–2024) జమ్ము కాశ్మీర్, హిమాచలప్రదేశ్, చండీగడ్, హరియాణాలో సిరసా, రాజస్థాన్ లో బికానేర్, అజమేర్, జోధపుర్, ఉదయపుర్, గుజరాత్ రాజ్యములో అహమదాబాద్, ఆనంద, ఖేడ, అమరేలి, భావనగర్, బాటోడ, ద్వారకా, సోమనాథ, జామనగర్, జునాగఢ్, మోరబి, పోరబందర్, రాజకోట్, సురేందరనగర్, మేహసాణా, గాంధీనగర్, పాటణ్, అరావలి ఈ జిల్లాలలో అతిరిక్త ఉపవాసము ఉండదు. ఒకే ఉపవాసము అవుతుంది. ద్వారకా, మాతృగయా, పుష్కర, సిద్ధపుర ఈ క్షేత్రములందు ఒకే ఉపవాసము అవుతుంది.

అతిరిక్త ఉపవాసము ఉన్న ప్రదేశములు (ఉపవాసము 26/27–11–2024) - పైన సూచితమైన ప్రదేశములను మినహాయించి భారతములోని వేరే రాజ్యములలో కూడా అతిరిక్త ఉపవాసము ఉంటుంది. దానికి అనుగుణంగా-

హరియాణా రాజ్యములో– అంబాలా, గురగాంవ్, రోహతక్, కురుక్షేత్ర, పాణిపత్ జిల్లాలు, గుజరాత్ రాజ్యములో– వడోదరా, భరూచ్, నవరాసి, సూరత్, తాపి, వలసాడ్, గోద్రా, దాహోడ్, మహిసాగర్, దాంగ్, నర్మదా జిల్లాలు, రాజస్థాన రాజ్యములో జయపుర్, కోటా జిల్లాలు ఈ అన్ని ప్రదేశములలో అతిరిక్త ఉపవాసము ఉంటుంది.

### విష్ణుపంచక దేశభేద నిర్ణయము

భాద్రపద పౌర్ణిమా, మాఘ అమావాస్యా కొన్ని ప్రదేశములలో విష్ణుపంచకము ఉపవాసము ఉంటుంది. కొన్ని ప్రదేశములలో విష్ణుపంచక ఉపవాసము ఉండదు. ఈ క్రింద ఇచ్చిన వివరములను గమనించి దానికి అనుగుణంగా ఆచరించవలెను.

### 18–09–2024 భాద్రపద పౌర్ణిమా

విష్ణుపంచక ఉపవాసము సంభవించే ప్రదేశములు – భారత పూర్వోత్తర రాజ్యములు, బిహార్ (గయా), ఓడిస్సా (జగన్నాథ పురీ), పశ్చిమబంగాళ్, ఆంధ్రప్రదేశ్ లోని శ్రీకూర్మం, తేక్కలి, పలసా.

ఈ ప్రదేశములలో భాద్రపద మాసమందు 5 ఉపవాసములు సంభవిస్తాయి కాబట్టి క్రొత్తగా విష్ణుపంచకమును గ్రహించేందుకు అవకాశం ఉంటుంది.

విష్ణుపంచక ఉపవాసము లేని ప్రదేశములు– పైన సూచించబడిన ప్రదేశములను మినహాయించి మిగిలిన ఏ ప్రదేశమందు కూడా విష్ణుపంచక ఉపవాసము ఉండదు.

ఈ ప్రదేశములందు భాద్రపదమాసమందు 5 ఉపవాసములు సంభవించవు. కాబట్టి క్రొత్తగా విష్ణుపంచకమును గ్రహించేందుకు అవకాశం ఉండదు.

### 28–02–2025 మాఘ అమావాస్యా

విష్ణుపంచక ఉపవాసము లేని ప్రదేశములు– గుజరాత్, దమాన్, జమ్ము కాశ్మీర్, మహారాష్ట్రలోని ముంబయి, ఠాణె, పాలఘర్, అలిబాగ్ ఈ ప్రదేశములందు అమావాస్యా విష్ణుపంచక ఉపవాసము ఉండదు.

విష్ణుపంచక ఉపవాసము సంభవించే ప్రదేశములు– పైన సూచించబడిన ప్రదేశములను మినహాయించి భారతములోని ఇతర అన్ని రాజ్యములందు మరియు మహారాష్ట్రలోని ఇతర అన్ని జిల్లాలందు అమావాస్యా నిమిత్తకమైన విష్ణుపంచక ఉపవాసము ఉంటుంది.

| ఈ క్రింది గ్రహణముల ఆచరణ భారతదేశంలో ఉండదు | |
|---|---|
| సూర్యగ్రహణం | 08-04-2024/03-10-2024/29-03-2025 |
| చంద్రగ్రహణం | 18-09-2024 / 14-03-2025 |

## ఈ సంవత్సరములోని కొన్ని విశేషదినములు

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 09-04-2024 | యుగాది | 09-08-2024 | నాగపంచమీ | 11-10-2024 | మహానవమీ, దుర్గాష్టమీ | 14-01-2025 | మకరసంక్రమణము |
| 17-04-2024 | రామనవమీ | 16-08-2024 | వరమహాలక్ష్మీవ్రతము | 12-10-2024 | విజయదశమీ, | 04-02-2025 | రథసప్తమీ |
| 23-04-2024 | హనుమజ్జయంతీ | 19-08-2024 | ఋగ్వేద ఉపాకర్మ | 12-10-2024 | మధ్వజయంతీ | 06-02-2025 | మధ్వనవమీ |
| 10-05-2024 | అక్షయతృతీయా | 19-08-2024 | యజుర్వేద ఉపాకర్మ | 31-10-2024 | నరకచతుర్దశీ | 26-02-2025 | మహాశివరాత్రి |
| 21-05-2024 | వేదవ్యాసజయంతీ, నరసింహజయంతీ | 21-08-2024 | శ్రీరాఘవేంద్రస్వాముల ఆరాధనా | 02-11-2024 | బలిపాడ్యమి | 13-03-2025 | హోళిహుణ్ణిమే |
| 07-06-2024 | దశహరావ్రతము | 26-08-2024 | కృష్ణజయంతీ | 04-11-2024 | శ్రీసత్యప్రమోదతీర్థుల ఆరాధనా | 17-03-2025 | శ్రీవాదిరాజుల ఆరాధనా |
| 20-06-2024 | శ్రీశ్రీపాదరాజుల ఆరాధనా | 06-09-2024 | స్వర్ణగౌరీవ్రతము | 13-11-2024 | తులసీవివాహము | 18-03-2025 | శ్రీవ్యాసరాజుల ఆరాధనా |
| 21-06-2024 | వటసావిత్రీవ్రతము | 07-09-2024 | గణేశచతుర్థీ | 14-11-2024 | ధాత్రీహవనము | | |
| 05-07-2024 | మృత్తికా వృషభఅమావాస్యా | 08-09-2024 | ఋషిపంచమీ | 17-12-2024 | ధనుర్మాసారంభము | | |
| 17-07-2024 | ప్రథమ ఏకాదశీ | 17-09-2024 | అనంతచతుర్దశీ | 10-01-2025 | వైకుంఠైకాదశీ | | |
| 25-07-2024 | శ్రీజయతీర్థుల ఆరాధనా | 18-09-2024 | మహాలయ ప్రారంభము | 10-01-2025 | శ్రీరఘూత్తమతీర్థుల ఆరాధనా | | |
| 04-08-2024 | దీపస్తంభగౌరీవ్రతము | 03-10-2024 | నవరాత్రోత్సవారంభము | | | | |

## తారాబలము

| తారాబల కోష్టక | | ఇష్టదిననక్షత్రము | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 | 15 | 16 | 17 | 18 | 19 | 20 | 21 | 22 | 23 | 24 | 25 | 26 | 27 |
| | | అ | భ | కృ | రో | మృ | ఆ | పున | పు | ఆ | మ | పూ | ఉ | హ | చి | స్వా | వి | అను | జ్యే | మూ | పూ | ఉ | శ్ర | ధ | శ | పూ | ఉ | రే |
| జ | 1 అ | 1 | 2+ | 3 | 4+ | 5 | 6+ | 7 | 8+ | 0+ | 1 | 2+ | 3 | 4+ | 5 | 6+ | 7 | 8+ | 0+ | 1 | 2+ | 3 | 4+ | 5 | 6+ | 7 | 8+ | 0+ |
| న్మ | 2 భ | 0+ | 1 | 2+ | 3 | 4+ | 5 | 6+ | 7 | 8+ | 0+ | 1 | 2+ | 3 | 4+ | 5 | 6+ | 7 | 8+ | 0+ | 1 | 2+ | 3 | 4+ | 5 | 6+ | 7- | 8+ |
| న | 3 కృ | 8+ | 0+ | 1 | 2+ | 3 | 4+ | 5 | 6+ | 7 | 8+ | 0+ | 1 | 2+ | 3 | 4+ | 5 | 6+ | 7 | 8+ | 0+ | 1 | 2+ | 3 | 4+ | 5 | 6+ | 7 |
| క్ష | 4 రో | 7 | 8+ | 0+ | 1 | 2+ | 3 | 4+ | 5 | 6+ | 7 | 8+ | 0+ | 1 | 2+ | 3 | 4+ | 5 | 6+ | 7 | 8+ | 0+ | 1 | 2+ | 3 | 4+ | 5- | 6+ |
| త్ర | 5 మృ | 6+ | 7 | 8+ | 0+ | 1 | 2+ | 3 | 4+ | 5 | 6+ | 7 | 8+ | 0+ | 1 | 2+ | 3 | 4+ | 5 | 6 | 7 | 8+ | 0+ | 1 | 2+ | 3 | 4+ | 5 |
| | 6 ఆ | 5 | 6+ | 7 | 8+ | 0+ | 1 | 2+ | 3 | 4+ | 5 | 6+ | 7 | 8+ | 0+ | 1 | 2+ | 3 | 4+ | 5 | 6+ | 7 | 8+ | 0+ | 1 | 2+ | 3- | 4+ |
| ము | 7 పున | 4+ | 5 | 6+ | 7 | 8+ | 0+ | 1 | 2+ | 3 | 4+ | 5 | 6+ | 7 | 8+ | 0+ | 1 | 2+ | 3 | 4+ | 5 | 6+ | 7 | 8+ | 0+ | 1 | 2+ | 3 |
| | 8 పు | 3 | 4+ | 5 | 6+ | 7 | 8+ | 0+ | 1 | 2+ | 3 | 4+ | 5 | 6+ | 7 | 8+ | 0+ | 1 | 2+ | 3 | 4+ | 5 | 6+ | 7 | 8+ | 0+ | 1- | 2+ |
| | 9 ఆ | 2+ | 3 | 4+ | 5 | 6+ | 7 | 8+ | 0+ | 1 | 2+ | 3 | 4+ | 5 | 6+ | 7 | 8+ | 0+ | 1 | 2+ | 3 | 4+ | 5 | 6+ | 7 | 8+ | 0+ | 1 |
| | 10 మ | 1 | 2+ | 3 | 4+ | 5 | 6+ | 7 | 8+ | 0+ | 1 | 2+ | 3 | 4+ | 5 | 6+ | 7 | 8+ | 0+ | 1 | 2+ | 3 | 4+ | 5 | 6+ | 7 | 8+ | 0+ |
| | 11 పూ | 0+ | 1 | 2+ | 3 | 4+ | 5 | 6+ | 7 | 8+ | 0+ | 1 | 2+ | 3 | 4+ | 5 | 6+ | 7 | 8+ | 0+ | 1 | 2+ | 3 | 4+ | 5 | 6+ | 7- | 8+ |
| | 12 ఉ | 8+ | 0+ | 1 | 2+ | 3 | 4+ | 5 | 6+ | 7 | 8+ | 0+ | 1 | 2+ | 3 | 4+ | 5 | 6+ | 7 | 8+ | 0+ | 1 | 2+ | 3 | 4+ | 5 | 6+ | 7 |
| | 13 హ | 7 | 8+ | 0+ | 1 | 2+ | 3 | 4+ | 5 | 6+ | 7 | 8+ | 0+ | 1 | 2+ | 3 | 4+ | 5 | 6+ | 7 | 8+ | 0+ | 1 | 2+ | 3 | 4+ | 5- | 6+ |
| | 14 చి | 6+ | 7 | 8+ | 0+ | 1 | 2+ | 3 | 4+ | 5 | 6+ | 7 | 8+ | 0+ | 1 | 2+ | 3 | 4+ | 5 | 6+ | 7 | 8+ | 0+ | 1 | 2+ | 3 | 4+ | 5 |
| | 15 స్వా | 5 | 6+ | 7 | 8+ | 0+ | 1 | 2+ | 3 | 4+ | 5 | 6+ | 7 | 8+ | 0+ | 1 | 2+ | 3 | 4+ | 5 | 6+ | 7 | 8+ | 0+ | 1 | 2+ | 3- | 4+ |
| | 16 వి | 4+ | 5 | 6+ | 7 | 8+ | 0+ | 1 | 2+ | 3 | 4+ | 5 | 6+ | 7 | 8+ | 0+ | 1 | 2+ | 3 | 4+ | 5 | 6+ | 7 | 8+ | 0+ | 1 | 2+ | 3 |
| | 17 అను | 3 | 4+ | 5 | 6+ | 7 | 8+ | 0+ | 1 | 2+ | 3 | 4+ | 5 | 6+ | 7 | 8+ | 0+ | 1 | 2+ | 3 | 4+ | 5 | 6+ | 7 | 8+ | 0+ | 1- | 2+ |
| | 18 జ్యే | 2+ | 3 | 4+ | 5 | 6+ | 7 | 8+ | 0+ | 1 | 2+ | 3 | 4+ | 5 | 6+ | 7 | 8+ | 0+ | 1 | 2+ | 3 | 4+ | 5 | 6+ | 7 | 8+ | 0+ | 1 |
| | 19 మూ | 1 | 2+ | 3 | 4+ | 5 | 6+ | 7 | 8+ | 0+ | 1 | 2+ | 3 | 4+ | 5 | 6+ | 7 | 8+ | 0+ | 1 | 2+ | 3 | 4+ | 5 | 6+ | 7 | 8+- | 0+ |
| | 20 పూ | 0+ | 1 | 2+ | 3 | 4+ | 5 | 6+ | 7 | 8+ | 0+ | 1 | 2+ | 3 | 4+ | 5 | 6+ | 7 | 8+ | 0+ | 1 | 2+ | 3 | 4+ | 5 | 6+ | 7- | 8+ |
| | 21 ఉ | 8+ | 0+ | 1 | 2+ | 3 | 4+ | 5 | 6+ | 7 | 8+ | 0+ | 1 | 2+ | 3 | 4+ | 5 | 6+ | 7 | 8+ | 0+ | 1 | 2+ | 3 | 4+ | 5 | 6+ | 7 |
| | 22 శ్ర | 7 | 8+ | 0+ | 1 | 2+ | 3 | 4+ | 5 | 6+ | 7 | 8+ | 0+ | 1 | 2+ | 3 | 4+ | 5 | 6+ | 7 | 8+ | 0+ | 1 | 2+ | 3 | 4+ | 5- | 6+ |
| | 23 ధ | 6+ | 7 | 8+ | 0+ | 1 | 2+ | 3 | 4+ | 5 | 6+ | 7 | 8+ | 0+ | 1 | 2+ | 3 | 4+ | 5 | 6+ | 7 | 8+ | 0+ | 1 | 2+ | 3 | 4+ | 5 |
| | 24 శ | 5 | 6+ | 7 | 8+ | 0+ | 1 | 2+ | 3 | 4+ | 5 | 6+ | 7 | 8+ | 0+ | 1 | 2+ | 3 | 4+ | 5 | 6+ | 7 | 8+ | 0+ | 1 | 2+ | 3- | 4+ |
| | 25 పూ | 4+ | 5 | 6+ | 7 | 8+ | 0+ | 1 | 2+ | 3 | 4+ | 5 | 6+ | 7 | 8+ | 0+ | 1 | 2+ | 3 | 4+ | 5 | 6+ | 7 | 8+ | 0+ | 1 | 2+ | 3 |
| | 26 ఉ | 3 | 4+ | 5 | 6+ | 7 | 8+ | 0+ | 1 | 2+ | 3 | 4+ | 5 | 6+ | 7 | 8+ | 0+ | 1 | 2+ | 3 | 4+ | 5 | 6+ | 7 | 8+ | 0+ | 1- | 2+ |
| | 27 రే | 2+ | 3 | 4+ | 5 | 6+ | 7 | 8+ | 0+ | 1 | 2+ | 3 | 4+ | 5 | 6+ | 7 | 8+ | 0+ | 1 | 2+ | 3 | 4+ | 5 | 6+ | 7 | 8+ | 0+ | 1 |

జన్మనక్షత్రమునుంచి ఇష్టకాలదిననక్షత్రము వరకు లెక్కపెట్టవలెను. ఆ సంఖ్యను 9 తో భాగించిన...

| శేషము | పేరు | ఫలము | పరిహారము |
|---|---|---|---|
| 1 | జన్మతార | అశుభము | శాకదాన |
| 2 | సంపత్తార | ఉత్తమము | |
| 3 | విపత్తార | అశుభము | బెల్లము దానం |
| 4 | క్షేమతార | శుభము | |
| 5 | ప్రత్యక్‌తార | వర్జ్యము | ఉప్పుదాన |
| 6 | సాధనతార | ఉత్తమము | |
| 7 | నైధనతార | వర్జ్యము | నువ్వులు, వెండి, బంగారం |
| 8 | మిత్రతార | శుభము | |
| 0 | పరమమిత్ర | ఉత్తమం | |

+ చిహ్నము ఉన్న రోజు తారాబలము ఉన్నదని తెలసుకోవాలి.
1, 2, 4, 6, 8, 9 ఈ తారలు శుభములు.

ఉదాహరణ 1- మీ నక్షత్రము అశ్వినీ ఐతే ఈ దిననక్షత్రము రేవతీ ఐతే తారాబలము 0 పరమమైత్రతార అవుతుంది. ఇది ఉత్తమమైనది. ఐతే జన్మనక్షత్రము రేవతీ దిననక్షత్రము అశ్వినీ ఐతే తారాబలము 2 (సంపత్తార ఉత్తమము)

ఉదాహరణ 2- మీ జన్మనక్షత్రము విశాఖా అయ్యుండి దిననక్షత్రము చిత్రా ఐతే తారాబలం 8 (మిత్ర శుభము) కానీ జన్మనక్షత్రము చిత్రా దిననక్షత్రము విశాఖా అయినచో తారాబలం 3 (విపత్తార అశుభం)

తారాశాంతి - అనిర్వాహపక్షమందు జన్మతారకు శాకదానము (కూరగాయలు), 3 వ తారకు బెల్లము, 5వ తారకు ఉప్పు, 7వ తారకు నువ్వులు మరియు వెండి, బంగారము, వస్త్రాదులను దానము చేసిన దోషము పరిహారమగును.

## చంద్రబల కోష్టకము

| చంద్రబల కోష్టకము | | ఇష్టకాలమందు చంద్రుడు ఉన్న రాశి | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 |
| | | మే | వృ | మి | కర్క | సిం | క | తు | వృ | ధ | మ | కు | మీ |
| జ | 1 మే | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 |
| న్మ | 2 వృ | 12 | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 |
| | 3 మి | 11 | 12 | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
| న | 4 కర్క | 10 | 11 | 12 | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| క్ష | 5 సిం | 9 | 10 | 11 | 12 | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
| త్ర | 6 క | 8 | 9 | 10 | 11 | 12 | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| | 7 తు | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 1 | 2 | 3 | 4 | 5 | 6 |
| రా | 8 వృ | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 1 | 2 | 3 | 4 | 5 |
| | 9 ధ | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 1 | 2 | 3 | 4 |
| శి | 10 మ | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 1 | 2 | 3 |
| | 11 కు | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 1 | 2 |
| | 12 మీ | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 1 |

జన్మరాశినుండి ఇష్టకాలమునందు చంద్రుడు గల రాశివరకూ (రెండింటినీ చేర్చి) లెక్కచేసి వచ్చిన మొత్తము.....

| శేషము | పేరు | శేషము | పేరు |
|---|---|---|---|
| 1 | దేహసౌఖ్యము | 7 | సౌఖ్యవృద్ధి |
| 2 | కలహము | 8 | ఆరోగ్యవృద్ధి |
| 3 | ద్రవ్యలాభము | 9 | కార్యతామసము |
| 4 | రోగభయము | 10 | ఉద్యోగవృద్ధి |
| 5 | కార్యవికల్పము | 11 | ఇష్టార్థసిద్ధి |
| 6 | శత్రునాశము | 12 | ధనవ్యయము |

జన్మరాశినుండి 1,3,6,7,10,11 ఈ స్థానములలో గోచరరీత్యా చంద్రుడున్నచో శుభము.

2,4,5,8,9,12 ఈ స్థానములందున్నచో అశుభము.

శుక్లపక్షమందు 2,5,9 స్థానములందున్నచో కృష్ణపక్షమందు 4,8,12 స్థానములందున్నచో శుభమని భావించవలెను.

అనిర్వాహపక్షములో చంద్రప్రీత్యర్థము చంద్రగ్రహపూజ చంద్రమంత్ర జపము, బియ్యము దానము చేసినచో దోషము పరిహారమవుతుంది.

శుక్లపక్షములో చంద్రబలము, కృష్ణపక్షములో తారాబలము వీటిని ముఖ్యముగా గమనించవలెను.

## తప్పిపోయిన వస్తువులను తిరిగి పొందుటకు

కార్తవీర్యార్జునో నామ రాజా బాహుసహస్రవాన్ । తస్య స్మరణమాత్రేణ గతం నష్టం చ లభ్యతే ॥

| | | |
|---|---|---|
| అంధలోచనము | దొరుకును | పూర్వ |
| మందలోచన | సంభవము | దక్షిణ |
| మధ్యలోచన | తక్కువ సంభవము | పశ్చిమ |
| సులోచన | ప్రాప్తిసంభవము లేదు | ఉత్తర |

| | |
|---|---|
| దగ్గరలో దొరుకును | మ, పూ, ఉ |
| మరొకరి చేతిలో (దగ్గిర) కనిపించును | హస్త, చిత్రా, స్వాతి, విశా, అను, జ్యేష్ఠ, మూల, పూఆ, ఉఆ, శ్రవణ, ధనిష్ఠా |
| ఇంటిలోనే దొరుకును | శత, పూభా, ఉభా, రేవ, అశ్వి, భర |
| అసలు దొరకదు | కృత్తి, రోహి, మృగ, ఆర్ద్రా, పున, పుష్య, ఆశ్లేష |

అంధ, మంద, మధ్య, సులోచన నక్షత్రములు అవకహడచక్రమందు చూపబడినవి.

# Phone Numbers of Uttaradi Math Branches

| MOOLA VRUNDAVANA PLACES | |
|---|---|
| Anegundi Navabrundavan | 08660464965 09449253155 |
| Atkur | 09739726649 06360903785 |
| Naraharieerthru | 09449786478 |
| Chittapur Navali | 09741705945 |
| Holehonnur | 09900601608 08282235562 |
| Kolpur ( A.P) | 09553285924 |
| Korlahalli | 09448394287 07019509548 |
| Kurnool | 08518244082 08297221008 |
| Kusamurty | 08197971964 |
| Mahishi | 08296123378 09449896874 |
| Malkhed | 09632580547 09448181288 |
| Manamadurai | 06362364027 09952814813 |
| Nachargudi | 07795379732 |
| Veeracholapura | 09486218256 06383604973 |
| Mysuru UMath | 09448147459 |

| | |
|---|---|
| Pandharpur | 09326223700 02186223700 |
| Mannur | 09449950523 |
| Ranebennur | 08373262524 09481042484 |
| Penukonda | 08977265290 08009980045 |
| Rajahmundry | 09703924889 |
| Sangli | 02332333525 09588481361 |
| Santebidanur | 09866372460 |
| Satyavijaya Nagaram | 09944463550 |
| Savanuru | 09741975608 08378241544 |
| Tirukoilur | 09488614358 09442865395 |
| Yaragola | 09594467778 |

| KARNATAKA | |
|---|---|
| Bagalkot | 09480002324 08310433847 |
| Mahalingapur | 09916517333 |
| Harugeri | 08709484644 |
| Jamakhandi | 09741301252 |
| Bellary | 08073355389 09481047478 |
| Rayadurga | 08328509002 09440155392 |
| Belur | 09448593380 |
| Chitradurga | 09480410950 |
| Harihar | 09739778013 |
| Hubballi | 08362278799 09741704053 |
| Belgaum | 08970097818 |
| Dharwad U Math | 09448896707 |
| Shivmogga | 08762406466 |
| Raichur Gajgarpete | 09731123457 |
| Raichur Satyanath Colony | 09153381008 08532223108 |
| Gulbarga | 09448441740 |
| Holenarasipura | 09845761995 |
| Hospet | 09449754187 09449354922 |
| Ramanathapur | 09740217015 |
| Mysore Dhyana Kendra | 08147205326 |
| Mys Anjaneya temple | 09686978861 |
| Srirangapatna | 09606077142 09980218142 |
| Bijapur | 09986309108 |
| Sindagi | 08050473608 |

| | |
|---|---|
| Tumkuru | 09449905855 |
| Udupi Math | 09480518176 |
| Udupi Rooms | 08495822010 |
| Narsha | 07795012827 08217648583 |

| TELANGANA | |
|---|---|
| Mehbubnagar | 07416624684 |
| Hyd Kachiguda | 04027564624 09849191837 07416061008 |
| Hyd Jilelaguda | 09441928448 08309654594 |
| Hyd Malkajgiri | 09441117719 07013255428 |
| Hyd Haribowli | 09391347208 |
| ShadNagar | 08886100873 |
| Narayanapet | 09603681008 |
| Tandur | 09000278462 |
| Makthal | 09553285924 |

| ANDHRA PRADESH | |
|---|---|
| Ananthapur | 08779088185 |
| Guntur Arundelpet | 07306950008 |
| Nellore | 08500441008 09666108807 |
| Nandyal | 09849355195 |
| Gadwal | 07892691717 |

| | |
|---|---|
| Rajahmundry | 08832472566 |
| Malliga Satram | 09395379901 |
| Kadapa | 08897956536 |
| Tirumala | 09642437172 09440271924 |
| Tirupati | 09849179701 |
| Vijayawada | 09441008284 07901510081 |
| Vizianagaram Kanakurti | 09441909321 09222001008 |

| MAHARASHTRA | |
|---|---|
| Miraj | 08087280676 |
| Jath | 09420223287 |
| Kolhapur | 02312624400 08329500047 |
| Ambajogai | 09689847640 |
| Latur | 09420223286 09890454108 |
| Neera narasingpur | 09420545746 |
| Nanded | 07021798683 |

| TAMIL NADU | |
|---|---|
| Chennai | 04428440988 09444405108 |
| Coimbatore | 09994941706 09944008076 |

| | |
|---|---|
| Kanchipuram | 07299152328 04427269360 |
| Kumbakonam | 09498005708 |
| Rameswaram | 09731565593 |
| Srimushnam | 04144245505 |
| Srirangam | 09787304756 09962070165 |
| Selam | 08610557088 |
| Thanjavur | 09488674264 09025648942 |
| Totadri/ Trivendram | 09245442122 09845465297 |

| NORTH INDIA | |
|---|---|
| Allahabad (Prayag) | 09451366300 |
| Badarinath | 09410567005 07302779299 |
| Gaya | 09686611008 08809341008 |
| New Delhi | 09313055288 |
| Matrugaya | 09825879729 |
| Ahmedabad | 09408688889 |
| Varanasi | 09415571340 08808414200 07398867600 |
| Jajpur Road Orissa | 08073255047 06366074956 |

| | |
|---|---|
| Ayodhya | 09482881829 09632468785 |
| Naimisharanya | 09360485700 |

| BENGALURU | |
|---|---|
| Digivijaya Lakshmi Narasimha Sannidhi | 08079692615 09442865395 09440271924 |
| Satyapramoda Kalyana Mantapa | 08035856390 09611407873 |
| V.M.M.P. Publications | 08042103176 09242955488 |
| Chikkapete Math | 09845196899 |
| Sahakaranagara | 07348900628 |
| Electronics city | 09740644244 |

| Srisudha Magazine | |
|---|---|
| Kannada {Bangalore} | 08762629132 |
| Marathi {Pune} | 09422320951 |
| Telugu {Kurnool} | 09949474877 08297221008 |
| Tamil {Srirangam} | 08667439077 |

# జ్యోతిష్యముయొక్క సామాన్య పరిచయము

## శుభ తిథులు

| | | | | | |
|---|---|---|---|---|---|
| 2 | ద్వితీయా | 3 | తృతీయా | 5 | పంచమీ |
| 7 | సప్తమీ | 10 | దశమీ | 13 | త్రయోదశీ |
| 15 | పౌర్ణిమ | | | | |

| | |
|---|---|
| శుభ వారములు | సోమ, బుధ, గురు, శుక్ర |
| అశుభ వారములు | రవి, మంగళ, శని |

## నందాది తిథులు

| వారములు | శుక్ర | బుధ | మంగ | శని | గురు | శుక్లపక్ష | కృష్ణపక్ష |
|---|---|---|---|---|---|---|---|
| | 1 | 2 | 3 | 4 | 5 | అశుభ | శుభ |
| సామాన్య తిథులు | 1 | 2 | 3 | 4 | 5 | అశుభ | శుభ |
| | 6 | 7 | 8 | 9 | 10 | మధ్యమ | మధ్యమ |
| | 11 | 12 | 13 | 14 | 15/30 | శుభ | అశుభ |
| సంజ్ఞ | నందా | భద్రా | జయా | రిక్తా | పూర్ణా | | |
| ఫల | శుభ | శుభ | శుభ | అశుభ | శుభ | | |

సర్వకార్యములకూ సాధారణ దినశుద్ధి- కృష్ణపక్షములో త్రయోదశీ, చతుర్దశీ, అమావాస్యా శుక్లపక్షమందు ప్రతిపత్, రెండూ పక్షములలో షష్ఠీ, అష్టమీ, ఏకాదశీ, ద్వాదశీ తిథులు, సంక్రాంతి, వ్యతీపాతము, వైధృతి, గ్రహణదినము మరియు కరిదినము, క్షయ-వృద్ధితిథులు, భద్రాకరణము, పరిఘయోగముయెక్క పూర్వార్ధము, మంగళవారము, శనివారము, క్షీణచంద్ర, గురుశుక్రాస్తము ఈ దినములు శుభకార్యములకు వర్జ్యములు. కనుక వీటిని వదిలి మిగిలిన దినములలో శుక్లపక్షమందు చంద్రబలమును, కృష్ణపక్షములో తారాబలమును గమనించి శుభకార్యములను చేయవలెను.

## నక్షత్రములు

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | అశ్వినీ | 2. | భరణీ | 3. | కృత్తికా |
| 4. | రోహిణీ | 5. | మృగశిరా | 6. | ఆర్ద్రా |
| 7. | పునర్వసు | 8. | పుష్య | 9. | ఆశ్లేషా |
| 10. | మఘా | 11. | పూర్వాఫల్గునీ | 12. | ఉత్తరాఫల్గునీ |
| 13. | హస్త | 14. | చిత్రా | 15. | స్వాతీ |
| 16. | విశాఖా | 17. | అనురాధా | 18. | జ్యేష్ఠా |
| 19. | మూల | 20. | పూర్వాషాఢా | 21. | ఉత్తరాషాఢా |
| 22. | శ్రవణ | 23. | ధనిష్ఠా | 24. | శతభిషా |
| 25. | పూర్వాభాద్రపదా | 26. | ఉత్తరాభాద్రపదా | 27. | రేవతీ |

| | |
|---|---|
| శుభ నక్షత్రములు | |
| స్థిర | రోహిణీ, ఉత్తరా, ఉత్తరాషాఢా, ఉత్తరాభాద్రపదా |
| లఘు | హస్త, అశ్వినీ, పుష్య, (అభిజిత్). |
| మృదు | మృగశిరా, చిత్రా, అనురాధా,రేవతీ |
| చర | స్వాతీ, పునర్వసు, శ్రవణ, ధనిష్ఠా, శతభిషా |
| అశుభ | కృత్తికా, భరణీ, ఆశ్లేషా, జ్యేష్ఠా, ఆర్ద్రా పూర్వాఫాల్గునీ, పూర్వాషాఢా, పూర్వాభాద్రపదా |
| మధ్యమ | మఘా, మూల, విశాఖా |

## యోగములు

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | విష్కంభ | 2. | ప్రీతి | 3. | ఆయుష్మాన్ |
| 4. | సౌభాగ్య | 5. | శోభన | 6. | అతిగండ |
| 7. | సుకర్మా | 8. | ధృతి | 9. | శూల |
| 10. | గండ | 11. | వృద్ధి | 12. | ధ్రువ |
| 13. | వ్యాఘాత | 14. | హర్షణ | 15. | వజ్ర |
| 16. | సిద్ధి | 17. | వ్యతీపాత | 18. | వరీయాన్ |
| 19. | పరిఘ | 20. | శివ | 21. | సిద్ధ |
| 22. | సాధ్య | 23. | శుభ | 24. | శుక్ల |
| 25. | బ్రహ్మా | 26. | ఐంద్ర | 27. | వైధృతి |

## కరణములు

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | బవ | 2. | బాలవ | 3. | కౌలవ |
| 4. | తైతిల | 5. | గరజ | 6. | వణిక్ |
| 7. | భద్రా | 8. | శకుని | 9. | చతుష్పాత్ |
| 10. | నాగవాన్ | 11. | కింస్తుఘ్న | | |

**దుష్ట కరణములు** శకుని, చతుష్పాత్, నాగ, కింస్తుఘ్న, విష్టి(భద్రా).

**గురుబలము-** గురు, వధూవరుల/వటువుయెక్క జన్మరాశినుండి (గోచరరీత్యా) వివాహ-ఉపనయనాదులను చేయు కాలమందు 2-5-7-9-11 వ రాశియందున్నచో శుభము. 1-3-6-10 రాశియందున్నచో అశుభము. గురుమంత్రజపము, గురుశాంతి చేసినచో దోష ము పరిహారమగును. 4-8-12 విశేష మైన అనిష్టము. దీనికి పరిహారము లేదు. అయినను ప్రబలమైన జపశాంత్యాదులను ఆచరించినచో ఆనుకూల్యము సంభావితము. కర్కరాశి యందు గురువు ఉన్నచో 4,8,12 రాశియందున్ననూ దోషము లేదు.

**పంచకవిచారము-** శుక్లపక్ష ప్రతిపత్ ను మొదలుపెట్టి ఇష్టతిథి వరకుగల సంఖ్యను మరియు మేషలగ్నమును ప్రారంభించి ఇష్టమైన కాలమువరకు అయ్యే సంఖ్యను కూడికచేసి వచ్చిన మొత్తమును 9 తో భాగించిన తరువాత శేషము 1 మిగిలితే మృత్యుపంచకము, 2 అగ్నిపంచకము, 4 రాజపంచకము, 6 చోరపంచకము, 8 రోగపంచకము. 3,5,7,0 శేషము మిగిలితే నిష్పంచకమమతుంది. లగ్నము బలిష్ఠముగా ఉన్నచో పంచక దోషము లేదు. మత్యుపంచక-దోషపరిహారమునకుతైలదానమును,రోగపంచకదోషపరిహారమునకు తామ్రదానమును చేయవలెను.

**లగ్నత్యాజ్య కాలము-** మేష, వృషభ, కన్యా, ధనులగ్నముల ఆదిభాగమందు కర్కాటక, వృశ్చిక, మకర, మీన లగ్నముల అంత్యభాగమందు, మిథున, సింహ, తులా, కుంభ లగ్నముల మధ్యభాగమందూ అర్ధఘటికా-పర్యంతమైన కాలము త్యాజ్యమైనది. కనుక ఈ కాలమును వదిలి శుభకార్యమును చేయవలెను.

**యోగములలో త్యాజ్యకాలము-** ఈ యోగములలోని ఆదియందుగల (ఘటికములు) గంటలు త్యాజ్యమైనవి. పరిఘ (30ఘటి)12 గంటలు, శూల(5ఘ) 2 గంటలు, గండ,అతిగండ (6 ఘ) 2.24 గంటలు, వ్యాఘాత (9ఘటి) 3.36గంటలు.

**దినమానము-** దినమానమనగా సూర్యోదయమునుండి సూర్యాస్తము వరకు గల కాలము. అయినను కాలమునకూ, దినమానమునకూ 4 నిమిషముల అంతరముంటుంది.

**ప్రహరము-** (యామము) అనగా 3 గంటలు. సూర్యోదయమునుండి సూర్యాస్తమయము వరకు గల కాలము యొక్క నాలుగవ భాగము. ఇది దినప్రహరము. ఇదే విధముగా సూర్యాస్తమయమునుండి సూర్యోదయమువరకు గల కాలములోని నాలుగవ భాగము రాత్రిప్రహరము.

**తిథి-** సూర్యోదయసమయములో గల తిథిని స్నాన, సంధ్యా, దాన, హోమము మొదలగు కర్మలలో గ్రహించవలెను.

**ప్రస్థానము-** శుభముహూర్తములో ప్రయాణము చేయవలెను. అది సాధ్యము కానప్పుడు శుభముహూర్తములో బంగారము, వెండి, ధాన్యము, వస్త్రము వీటిలో దేనినైనా ఒకటిని, మనం ప్రయాణించవలసిన దిక్కులో ఉంచవలెను. బ్రాహ్మణులు ప్రస్థానములో నూతనమైన యజ్ఞోపవీతమును, పూగఫమును తీసి పెట్టవలెను. తరువాత 3 లేక 5 దినముల వరకు ప్రయాణ ము చేయవచ్చును.

**జ్యేష్ఠ విచారము-** వివాహములో మూడు జ్యేష్ఠములుండకూడదు. అనగా జ్యేష్ఠమాసములో జ్యేష్ఠకన్యా-జ్యేష్ఠవరుల వివాహము చేయకూడదు. వధూవరులలో ఎవరైనా ఒకరు జ్యేష్ఠులైనచో జ్యేష్ఠమాసములో వివాహము చేయుట మధ్యమము. జ్యేష్ఠపుత్రుని ఉపనయనమును జ్యేష్ఠమాసములో చేయకూడదు.

**వివాహమైన తరువాత వధువు నివసించు విషయము-** వివాహమైన తరువాత వధువు మొదటి ఆషాఢమాసములో అత్తతో కలిసి ఉండరాదు. జ్యేష్ఠమాసములో బావ ఇంట్లో (భర్తయొక్క అన్న), పౌషమాసములో మామ ఇంట్లో, అధికమాసములో భర్త ఇంట్లో నివసించకూడదు. చైత్రమాసములో తండ్రి ఇంట్లో ఉండకూడదు. నెలవరకు దూరంగా ఉండడం కారణాంతరములతో సాధ్యం కానప్పుడు 15,10,7,5,3 రోజులైననూ కనీసము దూరముండవలెను.

**కన్యానక్షత్ర దోషవిచారము-** కన్యానక్షత్రము మూల 1, 2, 3 వ పాదములైనచో మామకు, ఆశ్లేషా 2,3,4 వ పాదములైనచో అత్తకు, విశాఖా 4 వ పాదమైనచో భర్త తమ్మునికి, జ్యేష్ఠా 4 వ పాదమైనచో భర్త అన్నకు అనిష్టము.

**ఏకనక్షత్ర, ఏకరాశి విచారము -** వధూ-వరుల నక్షత్రము రోహిణీ, ఆర్ద్రా, పుష్య, మఘా, విశాఖా, శ్రవణ, ఉత్తరాభాద్రపదా, రేవతీ వీటిలో ఒకటైతే ఉత్తమము.

అశ్వినీ, కృత్తికా, మృగశిరా, పునర్వసు, చిత్రా, అనురాధా, పూర్వాభాద్రపదా నక్షత్రములలో ఒకటైతే మధ్యమము.

మిగిలిననక్షత్రములలో ఒకటైతే అశుభము.

అయిననూ వధూవరుల నక్షత్రము ఒకటై పాదము భిన్నమై ఉండి వరుని నక్షత్రపాదము మొదటిదైనచో శుభము.

అశ్వినీ, కృత్తికా, రోహిణీ, మృగశిరా, ఆర్ద్రా, పుష్య, మఘా, హస్త, స్వాతీ,విశాఖా, పూర్వాషాఢా, శతతారకా ఈ నక్షత్రములు వధువుకు సంబంధించినవిగా ఉండి పురుషనక్షత్రముకన్నా మొదటిదైనచో శుభము.

ఏకరాశి అయిననూ నక్షత్రభేదముగల వధూవరులవిషయములో నాడి మరియు గణదోషములను గమనించనవసరము లేదు. వధూవరుల నక్షత్రము ఒక్కటై పాదము భిన్నమైనచో శుభము. ఏ విధమైన దోషములూ లేవని భావము.

**ముండన విచారము-** వివాహమైన తరువాత అదే కుటుంబములోనివారు ఆరు నెలల వరకు చౌలమును చేయకూడదు. ఉపనయనమును అవశ్యముగా చేయవచ్చును. కాత్యాయనుల ప్రకారము ఉపనయనము, ముండనము కాదు. మంగలకార్యమని జ్యోతిర్నిబంధము, నిర్ణయసింధు మొదలగు గ్రంథములలో చెప్పబడినది. కాని ఈ కాలములో చౌలమును ఉపనయనముతోనే చేయుచున్నారు. కనుక వివాహమైన తరువాత ఉపనయనమును నిషేధించడమైనది. అందువలన వివాహమైన తరువాత ఉపనయనము చేయవలసిన ప్రసంగములో చౌలమును వివాహము కన్నా ముందే చేసి వివాహమైన తరువాత ఉపనయనమును మాత్రమే చేయవచ్చును. చౌలము మరియు ఉపనయనము వేరు వేరు సంస్కారములు. కనుక ప్రత్యేకముగా చేసిన ఏ దోషమూ లేదు.

**జన్మమాస నక్షత్రవిచారము-** జ్యేష్ఠపుత్రుని ఏ విధమైన సంస్కారమునూ, జన్మమాసము, జన్మనక్షత్రము, జన్మదినములలో చేయకూడదు. ద్వితీయాది పుత్రుల సంస్కారమును చేయవచ్చును.

**జననశాంతి విచారము-** బిడ్డ పుట్టినప్పుడు ; **తిథి-**కృష్ణపక్షములోని 14-30. **నక్షత్రములు-**ఆశ్లేషా, జ్యేష్ఠా, మూల, చిత్రా 1-2 చరణము, పుష్య 2-3చరణము, ఉత్తరా 1వ చరణము,పూర్వాషాఢా 3వ చరణము, మఘా 1వ చరణము,విశాఖా 4వ చరణము, రేవతి చివరి 2ఘటికలు, అశ్విని మొదటి 2ఘటికా. **యోగములు-** వ్యతీపాత, వైధృతి. **కరణ-** భద్రా. సంక్రాంతి, గ్రహణము, క్షయ, యమఘంట, దగ్ధ, మత్యుయోగ, నక్షత్రవిషఘటి, యమలజననము (జంట), సదంతజననము, అధోముఖ-జననము, త్రికప్రసవము (3 కొడుకుల తరువాత కూతురు అథవా 3 కూతుర్ల తరువాత కొడుకు జనిస్తే) పిత్రేకనక్షత్రము, మాత్రేకనక్షత్రము, భ్రాత్రేకనక్షత్రము, భగిన్యేకనక్షత్ర, తిథిగండాంత, లగ్నగండాంత, నక్షగ్రండాంత వీటిలో ఏదైనా ఉన్నచో అగత్యముగా శాంతిచేయవలెను.

**సాడేతీన్ ముహూర్తము-** 1.యుగాది,2.అక్షయ్యతృతీయా,3.విజయదశమి ఈ మూడు పూర్ణము మరియు బలిత్రిపదా సగము సామాన్యముగా సకల కార్యములకు శుభము. అయినా ఆ రోజు కొన్ని కార్యములను చేయరాదు. జ్యోతిర్విద్వాంసులను సంప్రదించి విశేషములను తెలుసుకోవలెను.

**ఏకాదశీ—** ఏకాదశీ ఉపవాసాన్ని అందరూ తప్పకుండా చేయాలి. ఆ రోజు ఏం తిన్నా, నీరు త్రాగినా మహానరకాద్యనర్థములు సంభవిస్తాయి. మాతృగమనము, గోమాంసభక్షణములకన్నా అధికమైన పాపము సంభవిస్తుంది. కనుక ఈ విషయములో అందరూ అత్యంత జాగరూకులై ఉండాలి. పరమనిష్ఠతో ఏకాదశీ రోజు నిరాహారాన్ని చేయాలి. అకస్మాత్ ఏకాదశీ భంగమైతే పరమకష్టసాధ్యమైన ప్రాయశ్చిత్తాన్ని శాస్త్రం చెప్పింది. ఒక్కరోజు ఏకాదశి తిన్నా, త్రాగినా 1 లక్ష నమస్కారాలు చేయాలి. ఇది అసాధ్యమైన పని. కనుక తప్పకుండా ఏకాదశీ రోజు నిరాహారాన్ని ఆచరించాలి.

8 సంవత్సరములకన్నా చిన్నవారు, 80 సంవత్సరములు దాటిన వృద్ధులు అశక్తులైన ఎడల, మరియు రోగాద్యుపద్రవములతో పీడితులైనవారు, సర్వథా నిరాహారాన్ని చేసే తాహతు లేనివారు కూడా ఉప్పు, కారము, పుల్లని పదార్థములను ఏకాదశీ రోజు స్వీకరించకూడదు. అశక్తులైన వారు ఆ రోజు పాలు-పండ్లను మాత్రమే స్వీకరించాలి. అది కూడా అవశ్యకమైనంత మాత్రమే ఎంత తక్కువ మోతాదులో తీసుకుంటే అంత మంచిది. ఈ విషయాన్ని పురాణాలన్నీ ఏకగ్రీవంగా ఆదేశించాయి. శ్రీమదాచార్యులు కూడా శ్రీకృష్ణామృతమహార్ణవంలో ఈ విషయాన్ని ఆదేశించినారు. ఏకాదశీ రోజు అశక్తులు ఏం తిన్నా తప్పు కాదని సర్వథా భావించకూడదు. వారు కూడా శాస్త్రోక్తమైన నియమాలను పాలించాలి. జనన-మరణాశౌచమున్నప్పుడు, స్త్రీలు రజస్వల ఐనప్పుడు కూడా ఏకాదశీ నిరాహారం తప్పకుండా చేయాలి. ఏకాదశీ ఉపవాసానికి అసలు ఏ విధమైన నిషేధము లేదు.

★ ఏకాదశీ దశమీవిద్ధమైనప్పుడు ఉపవాసం చేయకూడదు. కనుక ఆ రోజు స్నాన-సంధ్యాదులను చేసే సమయంలో విద్ధైకాదశ్యాం అని, మరుసటిరోజు ఉపవాసంరోజు ఉపోషణద్వాదశ్యాం అని, పారణరోజు పారణత్రయోదశ్యాం అని సంకల్పించవలెను.

**శాంతి, హోమములకు అగ్నినివాసమును గమనించు క్రమము-** శుక్ల ప్రతిపత్ ప్రారంభించి ఇష్టతిథి వరకు గల సంఖ్యను లెక్కపెట్టి ఇష్టమైనవారముయెక్క సంఖ్యను కూడ్చి తరువాత 1 చేర్చి వచ్చిన మొత్తమును 4 తో భాగించవలెను. 0 అథవా 3 మిగిలితే భూమిపై అగ్ని నివాసమున్నదని తెలుసుకొనవలెను. ఆ రోజు శాంతి మొదలైన హోమము చేయుటకు ప్రశస్తమైనది.

**భూమియందు అగ్ని నివసించే తిథివారముల సిద్ధకోష్టకము**

| | ర | సో | మం | బు | గు | శు | శ | ర | సో | మం | బు | గు | శు | శ | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| శు | 1 | 1 | 3 | 2 | 1 | 1 | 3 | 2 | 1 | 1 | 3 | 2 | 1 | 1 | కృ |
| | 2 | 4 | 4 | 3 | 2 | 4 | 4 | 3 | 2 | 4 | 4 | 3 | 2 | 4 | |
| క్ల | 5 | 5 | 7 | 6 | 5 | 5 | 7 | 6 | 5 | 5 | 7 | 6 | 5 | 5 | ష్ణ |
| | 6 | 8 | 8 | 7 | 6 | 8 | 8 | 7 | 6 | 8 | 8 | 7 | 6 | 8 | |
| ప | 9 | 9 | 11 | 10 | 9 | 9 | 11 | 10 | 9 | 9 | 11 | 10 | 9 | 9 | ప |
| | 10 | 12 | 12 | 11 | 10 | 12 | 12 | 11 | 10 | 12 | 12 | 11 | 10 | 12 | |
| క్ష | 13 | 13 | 15 | 14 | 13 | 13 | 15 | 14 | 13 | 13 | 30 | 14 | 13 | 13 | క్ష |
| | 14 | | | 15 | 14 | | | 30 | 14 | | | 30 | 14 | | |

**నక్షత్ర చరణాక్షరములు**

| | | | |
|---|---|---|---|
| అశ్వినీ | చూ చే చో లా | స్వాతీ | రూ రే రో తా |
| భరణీ | లీ లూ లే లో | విశాఖా | తీ తూ తే తో |
| కృత్తికా | ఆ ఈ ఉ ఏ | అనురాధా | నా నీ నూ నే |
| రోహిణీ | ఓ వా వీ వూ | జ్యేష్ఠా | నో యా యీ యూ |
| మృగశిర | వే వో కా కీ | మూల | యే యోభా భీ |
| ఆర్ద్రా | కూ ఘ ఙ ఛ | పూర్వాషాఢా | భూ ధా ఫా ఢా |
| పునర్వసు | కే కో హా హీ | ఉత్తరాషాఢా | భే భో జా జీ |
| పుష్య | హూ హే హో డా | శ్రవణా | ఖీ ఖూ ఖే ఖో |
| ఆశ్లేషా | డీ డూ డే డో | ధనిష్ఠా | గా గీ గూ గే |
| మఘా | మా మీ మూ మే | శతతారకా | గో సా సీ సూ |
| పూర్వా | మో టా టీ టూ | పూర్వాభాద్ర | సే సో దా దీ |
| ఉత్తరా | టే టో పా పీ | ఉత్తరాభాద్ర | దూ ఝ ఞ థ |
| హస్త | పూ షా ణ ఠా | రేవతీ | దే దో చా చీ |
| చిత్రా | పే పో రా రీ | | |

# చైత్రాదిమాసకర్తవ్యములు

## చైత్రమాసము

**యుగాది, ప్రపాదానము-**

చైత్ర శుక్ల ప్రతిపత్ మొదలుకొని ఒక నెల వరకు నీళ్ళు త్రాగుటకు అందరికీ అనుకూలము చేయవలెను. ఇది సాధ్యము కాని ఎడల నిత్యము ఉదకుంభదానము చేయవలెను.

**ప్రపాదానమునకు మంత్రము-** ప్రపేయం సర్వసామాన్యా భూతేభ్యః ప్రతిపాదితా । అస్యాః ప్రదానాత్పితరః తృప్యంత్వఖిలదేవతాః ॥

**ఉదకుంభదాన మంత్రము ఃఁ** ఏష ధర్మఘటో దత్తో బ్రహ్మవిష్ణుశివాత్మకః అస్య ప్రదానాత్సకలా మమ సంతు మనోరథాః ॥

**రామనవమీ-** స్వగృహములోని ఉత్తరభాగమందు మంటపమును నిర్మించవలెను. కుడి చేతిలో జ్ఞానముద్రను ధరించిన, తొడపైన సీతను కూర్చోబెట్టుకుని ఎడమచేతితో కౌగిలించికున్న శ్రీరామునిబంగారపు ప్రతిమను చేయించి, ఆ మంటపమునందు స్థాపించి పూజించవలెను. తరువాత ఆందోలనపూజను గావించి ఆ ప్రతిమను సత్పాత్రులకు దానము చేయవలెను.

**రామార్ఘమంత్రము-** కౌసల్యాగర్భసంభూత సదా సౌమిత్రివత్సల
జానకీసహితో రామ గృహాణార్ఘ్యం నమోఽస్తు తే ॥
కౌసల్యానందనో వీర రావణాసురమర్దన
సీతాపతే నమస్తుభ్యం గృహాణార్ఘ్యం నమోఽస్తు తే

**గౌరీ తృతీయా-** చైత్రశుద్ధ తృతీయా దినమునుండి వైశాఖ శుద్ధ తృతీయావరకు శివసమేతపార్వతీదేవిని పూజించి ఆందోలన పూజను చేయవలెను. సువాసినీస్త్రీలకు ఒడి నింపవలెను.

## వైశాఖమాసము

**అంత్యపుష్కరణీ**

ఆషాఢ, కార్తిక, మాఘ, వైశాఖ ఈ మాసములలో ప్రతిదినము సూర్యోదయము కన్నా పూర్వము స్నానాదులను చేయుట విశేష ఫలదాయకము. రోగాదులచే 1నెల పూర్తి స్నానము చేయుటకు అనుకూలము కానప్పుడు చివరి మూడు రోజులైనను (త్రయోదశీ, చతుర్దశీ, పౌర్ణమీ,)స్నానము చేయవలెను. ఇదే అంత్యపుష్కరిణి.

**అక్షయతృతీయా-**

ఈరోజు చేసిన స్నానము, జపము, హోమము,పితృతర్పణము,దానము ఇవి అక్షయమైన ఫలితములనందిస్తాయి. సర్వపాపములను పరిహరిస్తాయి. ఈ దినమందు విశేషముగా గంధమును సమర్పించవలెను. యఃపశ్యతి తృతీయాయాం కృష్ణం చందనభూషితమ్ వైశాఖస్య సితే పక్షే స యాత్యచ్యుతమందిరమ్ ॥

**పరశురామజయంతీ-**

**అర్ఘ్యమంత్రము —** జమదగ్నిసుతో వీర క్షత్రియాంతకరప్రభో
గృహాణార్ఘ్యం మయా దత్తం కృపయా పరమేశ్వర ॥

**గంగోత్పత్తి-** జహ్నురాజు గంగను క్రోధముతో పానము చేసి తన చెవిద్వారా బయటికి వదిలిన దినము.

**అగ్నిపూర్ణిమా-** ఈ రోజు జలదానము చేయడం వలన విశిష్టమైన పుణ్యము దొరుకుతుంది. అలాగే పెరుగు, పెరుగన్నము, పానకము మొదలైనవాటిని దానము చేయవలెను.

## జ్యేష్ఠమాసము

**దశహరా**

జ్యేష్ఠ శుద్ధ దశమీ, మంగళవారము, హస్తా నక్షత్రమందు భగీరథుని తపసుకు మెచ్చి గంగాదేవి దివినుండి భువికి అవతరించిన దినము. ఈ దినమందు వ్యతీపాతము, గరజకరణము, ఆనందయోగము, కన్యారాశిస్థచంద్ర, వృషభరాశిస్థ రవి అను యోగముల కలయిక మహాఫలప్రదము. పది విధముల పాపములను పరిహరించుకొనుటకు నదీస్నానము, తిలతర్పణము, గంగాపూజాదులను ఆచరించవలెను. అందులోనూ కాశీక్షేత్రములోని ''దశాశ్వమేధ స్నానఘట్టములో'' గంగాస్నానము శ్రేష్ఠమైనది. నారాయణ, బ్రహ్మ, రుద్ర, భాస్కర, భగీరథ, హిమాలయ ఈ ప్రతిమలను గంధాది ఉపచారములతో పూజించవలెను. ''నమఃశివాయై నారాయణ్యై దశహరాయై గంగాయై నమో నమః'' అను మంత్రమును ఆ రోజు నిరంతరమూ జపించవలెను. ఈ రోజు ఒక కలశములో గంగను ఆవాహించి షోడషోపచారములతో పూజించవలెను. ఇలా ప్రార్థించవలెను. బ్రహ్మదండసముద్భూతే గంగే త్రిపథగామిని త్రైలోక్యవందితే దేవి గృహాణార్ఘ్యం నమోఽస్తు తే ॥ ఈ మంత్రముతో అర్ఘ్యమును సమర్పించవలెను. ఈ రోజు 10 సంఖ్యకు ప్రాధాన్యముండుటవలన 10 సంఖ్యలలో ఫలము మొదలగు వాటిని దానము చేయవలెను.

**వటసావిత్రీపూజా-**

ఈ దినము దీర్ఘమైన సౌమంగల్యమును సంపాదించుటకు గాను సావిత్రిని యథావిధి పూజించి ఈ విధముగా ప్రార్థించవలెను. జగత్పూజ్యే జగన్మాతఃసావిత్రీ పతివైవతే పత్యా సహవియోగం మే వటస్థే కురు తే నమః ॥

## ఆషాఢమాసము

**ధారణపారణవ్రతము-**

ధారణపారణమనగా ఒకరోజు ఉపవాసము. మరుసటి రోజు భోజనము.ఈ వ్రతమును నాలుగు మాసములలోనూ సాధ్యమైనచో చేయవలెను. అశక్యమైనప్పుడు ఆషాఢమాసములో అథవా కార్తిక మాసములో ఆచరించుట శ్రేష్ఠము. పుణ్యాహవాచనమును చేసుకొని, సంకల్పము చేసిప్రారంభించవలెను. పారణ చేసిన దినమున నూట ఎనిమిది సార్లు నారాయణునికి అర్ఘ్యమునిచ్చి పారణమును చేయవలెను. ఈ వ్రతమును సమాప్తి చేసిన పిదప ఉద్యాపమును చేయవలెను. లక్ష్మీనారాయణుని ప్రతిమను పంచామృతాది ఉపచారములతో అర్చించి, రాత్రిసమయమున పురాణమును శ్రవణము చేయుచూ జాగరణమును చేయవలెను. మరుసటి రోజు భోజనమునకు బాహ్మణులను ఆమంత్రించవలెను. ఒక మాసము ఉపవాసము చేసినచో పదినైదు బ్రాహ్మణులకు భోజనమును చేయించవలెను. రెండు మాసముల వరకు ధారణ పారణవ్రతమును ఆచరించిన ముప్పది బ్రాహ్మణులకు, నాలుగు మాసముల వరకు ఆచరించిన ఇరువది బ్రాహ్మణులకు తక్కువ కాకుండా ఎంత మంది బ్రాహ్మణులకైనను భోజనమును చేయించవచ్చును. ఉద్యాపనాంగ హోమమును ఉత్తమ పురోహితులను సంప్రదించి ఆచరించవలెను.

**శయనీ ఏకాదశీ**

ఆషాఢ శుక్లఏకాదశీ దినము దేవుని పూజను చేసిన పిదప దేవుని ముందు చేతులు జోడించి దేవుని శయనోత్సవమును ఆచరించవలెను. ''సుప్తే త్వయి జగన్నాథ జగత్సుప్తం భవేదిదమ్ విబుద్ధే చ విబుద్ధ్యేత తోపసన్నో మే భవాచ్యుత ॥'' అని ప్రార్థించవలెను.

**చాతుర్మాస్యవ్రత ప్రారంభ క్రమము-**

ఆషాఢ శుక్ల ఏకాదశీదినము దేవుని పూజించిన తరువాత దేవుని ముందు చేతులు జోడించి,

**చతురో వార్షికాన్మాసాన్ దేవస్యోత్థాపనావధి ।**
**ఇమం కరిష్యే నియమం నిర్విఘ్నం కురు మేఽచ్యుత ॥**

**ఇదం వ్రతం మయా దేవ గృహీతం పురతస్తవ ।**
**నిర్విఘ్నం సిద్ధిమాయాతు ప్రసాదాత్తవకేశవ ॥**

**గృహీతేఽస్మిన్ వ్రతే దేవ పంచత్వం యది మే భవేత్ ।**
**తదా భవతు సంపూర్ణం త్వత్ప్రసాదాజ్జనార్దన ॥**

**శ్రావణే వర్జయే శాకం దధి భాద్రపదే తథా ।**
**దుగ్ధమాశ్వయుజే మాసి కార్తికే ద్విదలం తథా ॥**

**ఇమం కరిష్యే నియమం నిర్విఘ్నం కురు మేఽచ్యుత ॥**

అని ప్రార్థించి తరువాత ఆచమనప్రాణాయామములను చేసి దేశకాల-ములనుచ్చరించి ''అస్మద్గుర్వంతర్గత భారతీరమణ ముఖ్య-ప్రాణాంతర్గత మాసనియామకాభిన్న అస్మత్కులదేవతాభిన్న రామకృష్ణాద్యనంతా- వతారాత్మక బింబమూర్తి ప్రేరణయా బింబమూర్తి ప్రీత్యర్థం అముకవ్రతం (శాకవ్రతం) కరిష్యే ॥ అని ఆరంభములో సంకల్ప-మును చేసి, వ్రతము ముగిసిన తరువాత ''ఆచరితస్య అముకవ్రతస్య (శాకవ్రతస్య...) సమర్పణం కరిష్యే'' అని సమర్పించవలెను.

**లక్షనమస్కారము ఇత్యాదివ్రతములు-**

లక్షనమస్కారము, లక్షప్రదక్షిణము, లక్షతులసీఅర్చన, లక్షపుష్పార్చన, లక్షవత్తులవ్రతము, లక్షదీపవ్రతములను ఆషాఢములో ప్రారంభించి కార్తికములో సమాప్తిచేయవలెను. లక్షదీపవ్రతమునకు కార్తిక-మాఘ-వైశాఖమాసములు కూడా ఉత్తమమైనవి. ఈ వ్రతములను పుణ్యాహవాచనము చేసుకొని ప్రారంభించడం శ్రేష్ఠమైనది. తాను చేసిన పాపములను చెప్పుకుంటూ, దేవుని సమక్షమున క్షమాయాచనము చేయుచూ, సంకల్పపూర్వకముగా ''చాతుర్మాస్యే తు సంప్రాప్తేకేశవే శయనం గతే ఆషాఢస్య సితే పక్షే ఏకాదశ్యాం సమాహితే ॥ మమ లక్షనమస్కారవ్రతస్య పురుషోత్తమ నిర్విఘ్నం తద్ వ్రతం సాంగం కురు త్వం కృపయా హరే ॥ పాపపంకనిమగ్నం మాం పాప వైశస్య భాజనం వ్రతేనానేన సుప్రీతః సముద్ధర జగత్పతే ॥ అని ప్రార్థించి నమ్మరించవలెను.

**లక్షవత్తుల వ్రతము-** కార్తికమందు వేయిరెట్లు, మాఘమందు లక్షరెట్లు, వైశాఖమందు కోటిరెట్లు హెచ్చు పుణ్యము. **ప్రార్థన ఃఁ** లక్షవర్తివ్రతం దేవ స్వీకృతం పురతస్తవ నిర్విఘ్నం సిద్ధిమాయాతు సాంగం కురు దయానిధే॥

**గోపద్మవ్రతము ఃఁ** ఆషాఢ, శుక్ల, ఏకాదశీదినము మొదలుకొని 33 గోపద్మములను రంగవల్లితో చిత్రించి, వాటిని గంధపుష్పములతో పూజించి, 33 సార్లు ప్రదక్షిణ చేయవలెను. నమస్కారములను చేసి, కార్తిక శుద్ధద్వాదశీదినమందు 33 అపూపదానమునీయవలెను. ఇలాఽ సంవత్సరములవరకు చేసి ఉద్యాపనమును చేయవలెను.

## శ్రావణమాసము

**నాగపంచమీ-** శ్రావణ శుద్ధ పంచమీదినమందు దేవుని పూజను చేసిన తరువాత మట్టితో చేసిన నాగప్రతిమను పూజించవలెను. ముఖ్యముగా దేవునికి శయ్యారూపమైన శేషదేవులను మరియు వాసుకి, తక్షక మొదలైన వారిని కూడా పూజించవలెను.

**పవిత్రదోరబంధనము-**

శ్రావణ శుద్ధ ద్వాదశీ దినమందు పవిత్రములను భగవంతునికి తప్పకుండా సమర్పించవలెను. అలా సమర్పిస్తే సంవత్సరమంతా చేసిన భగవత్పూజ పరిపూర్ణమమతుంది. పవిత్రమును సమర్పించక పోతే సంవత్సరము వరకు చేసిన పూజ నిష్ఫలమమతుంది. 3నూలుతో ఒక దారమును తయారుచేసుకొనవలెను. దానిని 3 రెట్లు చేసుకొనవలెను. ప్రతిమ పాదములవరకు ఆ దారముండవలెను. ఇది ఉత్తమమైనది. మోకాలు వరకున్నచో మధ్యమము. నాభివరకున్నచో అధమము. ఈ పవిత్రములో నూట ఎనిమిది దారములుండవలెను. 36 ముడులున్నచో ఉత్తమము. 24 మధ్యమము, 12 అధమము. పట్టుదారమున్నచో ఉత్తమము. పత్తి దారముతో కూడా దీనిని చేయవచ్చును. ఏకాదశిదినమందు వెదురు బుట్టలో పవిత్రములను ఉంచి 'దేవస్య త్వా సవితుఃప్రసవేఽశ్వినో-ర్బాహుభ్యాం పూష్ణో హస్తాభ్యాం'' అను మంత్రమును మూడు సార్లు పఠించి అభిమంత్రితమైన జలముతో మూడుసార్లు ప్రోక్షణ చేయవలెను.

''యేన దేవాఃపవిత్రేణాత్మానం పునతే సదా తేన సహస్రధారేణ పావమాన్యఃపునంతు మామ్ ॥

ప్రాజాపత్యం పవిత్రం శతోద్యామం హిరణ్మయమ్ తేన బ్రహ్మవిదో వయం పూతం బ్రహ్మ పునీమహే ॥ అను మంత్రముతో ఆ పవిత్రములను అభిమంత్రించవలెను.

''నారాయణం ఆవాహయామి. వాసుదేవం... విష్ణుం...కేశవం... నారాయణం... కృష్ణం ఆవాహయామి అని ఆ దారములలో భగవన్మూర్తుల ఆవాహనమును చేయవలెను.

ముడులలో విశ్వం, తైజసం, ప్రాజ్ఞం, తురీయం, ఆత్మానం, అంతరాత్మానం, జ్ఞానాత్మానం, పరమాత్మానం, వాసుదేవం, సంకర్షణం, ప్రద్యుమ్నం, అనిరుద్ధం, మత్స్యం, కూర్మం, వరాహం, నారసింహం, వామనం, పరశురామం, రామం, కృష్ణం, బుద్ధం, కల్కినం, అనంతం, విశ్వరూపం, అగ్నిం, అనిరుద్ధం, వాయుగం ప్రద్యుమ్నం, సూర్యస్థం సంకర్షణం ఆవాహయామి. సకల దారములలో ప్రజాపతిగం వాసుదేవం ఆవాహయామి అని ఆయా భగవన్మూర్తుల ఆవాహనమును చేసి, షోడశోపచారములతో వారిని పూజించవలెను.

**ఇలా ప్రార్థించవలెను. ఆమంత్రితోఽసి దేవేశ పురాణపురుషోత్తమ**
**ప్రాతస్త్వాం పూజయిష్యామి సాన్నిధ్యం కురు కేశవ ॥**

(వీనిని అధివాసనము అని అంటారు.)

ద్వాదశీదినము పూజాసమయములో సిద్ధపరచిన పవిత్రములను,

**దేవ దేవ నమస్తుభ్యం పవిత్రం పూతముత్తమమ్**

గృహీత్వా వార్షికీం పూజాం భగవన్ పరిపూరయ ॥ అని ప్రార్థించి

''అతో దేవా అవంతు నో యతో విష్ణుర్విచక్రమే పృథివ్యాఃసప్తధామభిఃఁ'' అను మంత్రముతో సమర్పించవలెను. ఆ తరువాత అర్చన, మంగళహారతి చేసి ఆ పవిత్రమును లక్ష్మీ వాయు మొదలైన దేవతలకు సమర్పించిన తరువాత ఆ పవిత్రమును స్వయం ధరించవలెను.

**ధారణమంత్రము** **పవిత్రం వైష్ణవం తేజఃసర్వవిఘ్ననివారణమ్**
**పూజాషాడ్గుణ్యసిద్ధ్యర్థం మమాంగే ధారయామ్యహమ్ ॥**

**గోకులాష్టమీ -** శ్రావణ కృష్ణ అష్టమీ ప్రాతఃకాలము - అద్య స్థిత్వా నిరాహారఃశ్వోభూతే పరమేశ్వర భోక్ష్యామి పుండరీకాక్ష అస్మిన్ కృష్ణాష్టమీదినే ॥ ఈ శ్లోకములతో దేవుని సన్నిధిలో సంకల్పించవలెను. ఆ తరువాత ''యోగాయ యోగపతయే యోగేశ్వరాయ యోగసంభవాయ శ్రీగోవిందాయ నమో నమఃఁ'' అనే మంత్రముతో స్నానము చేసి, సంధ్యావందనమును చేసి, సాయంకాలము మళ్ళీ ''యోగాయ'' అనే మంత్రముతో స్నానము చేయవలెను. ''యజ్ఞాయ యజ్ఞపతయే యజ్ఞేశ్వరాయ యజ్ఞసంభవాయ శ్రీగోవిందాయ నమో నమఃఁ'' అను మంత్రముతో శ్రీకృష్ణున్ని పూజించవలెను. తరువాత బలరామ, వసుదేవ, దేవకీ, నంద, యశోదా, సుభద్రా వీరిని పూజించవలెను. పిదప రాత్రి పంచాంగములో చెప్పిన ప్రకారము చంద్రోదయమైన తరువాత అర్ఘ్యమును సమర్పించవలెను.

**కృష్ణార్ఘ్యమంత్రము**
**జాతఃకంసవధార్థాయ భూభారోత్తారణాయ చ**
**కౌరవాణాం వినాశాయ దైత్యానాం నిధనాయ చ ॥**
**పాండవానాం హితార్థాయ ధర్మసంస్థాపనాయ చ**
**గృహాణార్ఘ్యం మయా దత్తం దేవక్యా సహితో హరే ॥**

**చంద్రార్ఘ్యమంత్రము**
**క్షీరోదార్ణవసంభూత అత్రిగోత్రసముద్భవ**
**గృహాణార్ఘ్యం మయా దత్తం రోహిణ్యా సహితఃశశిన్॥**

పూజ ముగిసిన తరువాత శయనించు వేళలో పఠించదగిన మంత్రము- ''విశ్వాయ విశ్వపతయే విశ్వేశ్వరాయ విశ్వసంభవాయ శ్రీగోవిందాయ నమో నమఃఁ'' మరుసటి రోజు దానము చేయవలెను.

**పారణమంత్రము -** సర్వాయ సర్వపతయే సర్వేశ్వరాయ సర్వసంభవాయ శ్రీ గోవిందాయ నమో నమఃఁ' **పారణానంతరము-** ''ధర్మాయ ధర్మపతయే ధర్మేశ్వరాయ ధర్మసంభవాయ శ్రీగోవిందాయ నమో నమఃఁ' అని పఠించి సమర్పించవలెను.

# చైత్రాదిమాసకర్తవ్యములు

సంతానగోపాలకృష్ణమంత్రము-

**దేవకీసుతగోవింద దేవదేవ జగత్పతే**
**దేహి మే తనయం కృష్ణ త్వామహం శరణం గతః ॥**

(పురుషులు''గతః'' అని స్త్రీలు ''గతా'' అని పలించవలెను.) సదాచార-నిష్ఠులైన విద్వాంసులచే ఈ మంత్రోపదేశమును స్వీకరించి జపించవలెను. ఉపదేశమును పొందకుండా తనకు తానే ఈ మంత్రమును జపించకూడదు.

## భాద్రపదమాసము

పరివర్తినీ ఏకాదశీ

శయనించిన శ్రీహరి పార్శ్వమును మార్చే దినము. అందువలన ఆ రోజు దేవుని పూజను చేసిన తరువాత పరివర్తనోత్సవమును చేయవలెను.

ప్రార్థన - **వాసుదేవ జగన్నాథ ప్రాప్తేయం ద్వాదశీ తవ ।**
